తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము
Telugu Literary And Cultural Association

# మాఁవ

*Mohan Vallabhajosyula*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

సందమామంటి సల్లనోడు నా మాఁవ
తలసుకొన్న దోఁచు సాధువల్లెనెపుడు
తెలిసినోఅందరు తెగ యీసు చెందేరు, (కాని)
యేమి సేసికొందు యెంతని సర్దుకొందు.

సంసారమంటేను సతిసంతానములె కాదంట
యెన్నెల పరిసేట్టు మనసు పంచేస్తుండు
మనువాడటమన్న మాటలతో కాదు కద
సొంతము కాని మనిశితో మనుగడ యెట్టు,
సాధువైయుంటె సంసారమిక యెట్లు?

తీరుసేసుకు సుక్కల్లోకి సూస్తు యుంటాడు
యేముందక్కడంటె తెల్దులే నీ కంటాడు
యెందుకట్లంటె దాటేస్తు యుంటాడు
హద్దులేని ఆకశంలోకి సూడ్డమంటె
ఆవేదన నావలికి నెట్టటమంట
ఆడి తీరెటో గాని మతిపోద్ది నాకు
ఆ మతేటో గాని గతి తెల్దు నాకు

పెళ్ళయినాక పోవు మగని మాయరోగములంటిరి
ఆడి బాధతో పోల్చలేకున్నాను

యెటేఁకైతె ఈ పలికి సేదోటి సేయకుందునా?
యేమి దారమ్మ ఈడితొ సాకాలన్న

మనువాడ తల్చినాక సతి గోల సూడాల
బిడ్డలొచ్చినంత ఆర్ని ముఠిపించాల
రాత్రనక పగలనక పనిపాట్లు సేయాల
ఇంత సాలనక నొమ్మెంతో కూర్వాల
వారి సుకాలకై వెనుదీయకుండాల

ఈడి దోరణి నాకు ఆదినుండి యెటేఁకె
ఆడి గోలేమొ తప్ప యినికోడు యేటేఁది
ఆలి మాటలన్ని అజ్ఞానపు మూటలంట
మంచి సెడుల గూర్చి నాకేమి తెలవదంట

పెళ్ళాము మాటలిన్న పెల్లుబుకు తంటాలంట
ఇట్టాగె యెన్నెన్నొ యిపటీత దోరణుల
సెప్పతుంటాడు యినికోడు నోదంటె
అసలు సేయడేమి సేయునెంతొ అలుసు

Post your comments on this article